


# నీకూ నాకూ మధ్య

అంగర వెంకట శివప్రసాదరావు

స్టేట్ బాంక్‌లో ట్రావెలర్స్ చెక్ మార్చుకుంటూ, పక్క సీటు వేపు చూశాను. తల వంచుకుని లెడ్జర్లో అంకెలు కూడుతున్న అమ్మాయి సీతలా ఉంది.

'లా' ఉండటం ఏమిటి? సీతే ... సందేహంలేదు. సీతకి బాంక్‌లో ఉద్యోగం ఎప్పుడు వచ్చింది.

నా పని పూర్తి చేసుకొని ఆమె ఎదురుగా వెళ్ళి నిలబడ్డాను. మామూలుగా ఎవరో పార్టీ అనుకుని తలెత్తకుండా, "ఎస్ ..." అంది.

నవ్వుతూ నిలబడ్డాను నేను.

నన్ను అకస్మాత్తుగా వూహించని చోట్లో చూసి ఆశ్చర్యపోయింది. వెంటనే సీట్లోంచి లేచి నిలబడింది.

"ఎప్పుడొచ్చారు ఈ వూరు?"

"ఇవాళే ... ఆఫీసు పనిమీద. అవును, మీకు బాంక్లో జాబ్ వచ్చినట్లు నాకు తెలీదె ...!"

"మా అన్నయ్యగారు, మీకు ఏమీ ఉత్తరాలు లేవా?" అడిగింది సీత.

"ఆ తప్పు వాడిది కాదు, మా అప్పయ్యదే. ఆర్నెల్ల క్రితం నేను రాసిన ఉత్తరానికి జవాబు లేదు. ఎనీహౌ కంగ్రాచ్యులేషన్స్ ..."

"థాంక్స్ ..." నవ్వుతూ అంది.

"ఒట్టి థాంక్సేనా ... పార్టీ కావాలి..."

"ష్యూర్ ... రండి" వాళ్ళ బాస్ దగ్గిరి కెళ్ళి పర్మిషన్ తీసుకుని కాంటీన్ వేపు నడిచింది సీత. ఆమెని అనుసరించాను నేను.

బాంకి కాంటీన్‌లో అక్కడొకరు ఇక్కడొకరు తప్ప జనం లేరు. కిటికీ దగ్గిరగా ఉన్న చిన్న టేబిల్ దగ్గర రెండే కుర్చీలు ఉంటే, వెళ్ళి అక్కడ కూర్చున్నాం.

"ఆ ... ఇప్పుడు చెప్పండి. ఈ వూరు ఎందుకొచ్చినట్లు ..." అని మొదలు పెట్టింది సంభాషణ.

"చెప్పానుగా ఆఫీసు పనిమీద వచ్చానని. రేపుండి ఎల్లుండి వెళ్ళిపోవాలి."

"నా ఇంటికి రాకూడదా మరి ..."

"నా ఉత్తరాలకి జవాబు రాకపోతే మీరు ఎవరి ప్రేమలో ఉన్నారా అన్న అనుమానం వేసింది."

"ఈ ప్రేమలో పడే సావకాశమే మిగిలేదు. మా నాన్నగారికి మళ్ళీ ట్రాన్స్‌ఫరైంది."

"మీ అన్నయ్య సంగతేమిటి?"

"మా అన్నయ్య కి మొన్నే పెళ్ళయింది. మీకు శుభలేఖ పంపలేదా?"

"నాకు రాలేదు. నా పెళ్ళిశుభలేఖ అందలేదా?" అడిగాను నేను.

"అందింది. రాలేకపోయాను. కనీసం గ్రీటింగ్స్ కూడా పంపలేదు. క్షమించండి." టేబుల్‌మీద చూపుడు వేలితో రాస్తూ అదే అదేకంగా చూస్తూ అంది.

"ఫరవాలేదు అందలేదనా అనుకున్నాను"

అంతలో సర్వర్ రావటంతో మా సంభాషణ ఆగిపోయింది. కాఫీ మాత్రం తీసుకు రమ్మని చెప్పాను.

మళ్ళా సంభాషణ ఎలా మొదలు పెట్టాలో తెలీలేదు. కాఫీ వచ్చింది. మౌనంగా తాగేశాం. తను బిల్లిస్తానంది వద్దంటూ నేనే పర్సుతీసి బిల్లు పే చేశాను.

కాంటీన్‌లోంచి బైటికి వస్తుంటే "మా శ్రీమతిగారిని తీసుకు రావల్సింది" అంది సీత.

"ఆఫీసు పనిమీద వస్తున్నప్పుడు ఎలా కుదురుతుంది మరో సారి డైరెక్టుగా మా ఇంటికే వచ్చి పది రోజులు ఉంటాం" నెమ్మదిగా నవ్వుతూ అన్నాను.

"కనీసం పర్సులో ఉన్న ఫోటో అయినా చూపించ లేదు" నెమ్మదిగా అంది సీత.

నవ్వుతూ పర్సులో ఫోటో తీసి చూపించాను. తదేకంగా ఫోటో వేపే చాలాసేపు చూసి "గుడ్ సెలక్షన్" అంటూ తిరిగి ఇచ్చేసింది.

గర్వంగా ఆమె వేపు చూశాను. నా చూపులతో చూపులు కలపలేక తల దించుకుంది సీత.

"ఆ ... ఇంతకీ మీ బి.ఎ. ఏమయ్యింది." ఏదో అడగాలి కదా అని అడిగేను.

"ఈ జాబ్ రావటంతో కాలేజీకి వెళ్ళటం పడలేదు. ప్రైవేట్‌గా ఎటెండవుతున్నాను. మా ఆవిడ కూడా గ్రాడ్యుయేటేనా ..." అడిగింది సీత.

"అంత అదృష్టం కూడానా ... ఇంటర్ పాసు అయ్యింది."

"చాల్లెద్దురూ ... చదివి ఏం చెయ్యాలి? ఉద్యోగం చెయ్యాలా? ఊళ్ళేలాలా ...?"

"మరెందుకు చదివి, ఉద్యోగం చేస్తున్నట్లు..?" నా ప్రశ్నకి వెంటనే జవాబు చెప్పలేదు సీత. రెట్టించాను.

"కాలక్షేపానికి. .." నవ్వుతూ అంది.

ఆ నవ్వు తెచ్చిపెట్టుకున్నట్లుగా ఉంది.

"ఆడది చదువుకుని, మగవాడితో సమానంగా కాలక్షేపానికి ఉద్యోగం చెయ్యటం. అవసరార్థం చేస్తుంది. చదువుంది కదా అని చదివి, వచ్చింది కదా అని ఉద్యోగం చేస్తే. . . డిగ్రీలు చేతో పట్టుకుని, ఉద్యోగం లేకపోతే గడవని సంసారాల్ని ఎలా పోషించడంరా భగవంతుడా అని కాళ్ళరిగేలా తిరిగే మగవాళ్ళకి ఉద్యోగం దొరకడం కష్టంగా ఉంది. కారణం. . .? కాలక్షేపానికి, హాబీగానో, సరదాగానో ఉద్యోగాలు చేసే ఆడవాళ్ళు కాదంటారా. . .?" ఆవేశంగా అన్నాను.

తన సీటు వేపు వెళ్ళిపోతూ "సాయంత్రం ఐదు గంటలకి ఇక్కడికే రండి. కలిసి ఇంటికి వెళదాం" అంది సీత.

'అలాగే' అంటూ బాంకులోంచి బైట పడ్డాను.

• • •

ఆఫీసు పని నాలుగు గంటలకే పూర్తయి పోయింది. సీతని కలవాలంటే ఇంకా ఒక గంట టైముంది. బాంకివేపు నడక మొదలు పెట్టాను.

నడుస్తూ ఆలోచనల్లో పడ్డాను. గోపితో ఇంటర్‌లో స్నేహం కుదిరింది. తరుచూ వాళ్ళింటికి వెళ్ళేవాణ్ణి. గోపి చెల్లెలు సీత. టెన్త్ చదువుతోంది అప్పుడు.

సీతని చూడగానే నాలో ఏదో చెప్పలేని ఆనందం కలిగింది. సీతేం అందగత్తె కాదు. అలాగని కురూపి కాదు. సామాన్యంగా ఉంటుంది. సహజమైన అందం ఆమెలో ఉంది.

మనసులోనే ఆమెని ఆరాధించాను. నాకు తెలియకుండానే ఆరాధన ప్రేమగా మారింది. ఆ సంవత్సరం నా డైరీలో ఆమె పేరు ఎన్నోసార్లు ఎన్నో సంఘటనలతో కనిపించింది.

గోపికి ఫోటోలు తీసే హాబీ ఉంది. అతని దగ్గర మంచి కెమెరా ఉంది. చెల్లెలంటే అతనికి ప్రాణం. ఎక్కువగా సీతవే ఫోటోలు తీసేవాడు.

వాళ్ళింట్లో ఉన్న రెండు, మూడు ఆల్బమ్స్‌లో సీత ఫోటోలే ఎక్కువగా ఉండేవి. అందులో నాకు నచ్చిన సీత ఫోటో ఒకటి వాళ్ళకు తెలీకుండా తీసుకున్నాను. ఫోటో పోయిందనుకున్నారు.

డిగ్రీ చదువుకున్న నేను ధైర్యంచేసి ఆమెకి నా ప్రేమని వ్యక్తం చేయలేకపోయాను. ఆమె నన్ను ప్రేమిస్తుందో, లేదోనని అనుమానం పీడించింది. ఉద్యోగం వచ్చాక అడుగవచ్చని వాయిదా వేశాను. కనీసం గోపీతో కూడా చూచాయగా ఆ విషయం కదపలేదు.

ఆమెచేత 'నో' అనిపించుకోవడం ఇష్టం లేక

> **సౌందర్యం**
>
> సౌందర్యంతోనే ముడిపడిన ప్రేమ ఎక్కువ కాలం నిలవదు. క్రమంగా ముక్కలై రాలిపోతుంది.
>
> — ఎమర్సన్
>
> **స్వర్గం**
>
> సైన్యం ద్వారా ఎవరూ స్వర్గాన్ని చూడరు. ప్రేమ ఒక్కటే స్వర్గద్వారాలను తెరుస్తుంది.
>
> — యుంగ్

కొన్నాళ్ళపాటు ఆగాను. నా దురదృష్టంకొద్దీ వాళ్ళ నాన్నగారికి ట్రాన్స్‌ఫరై పోయింది.

విశాఖపట్నం వదిలేస్తున్న వాళ్ళ ఫామిలీని స్టేషనుదాకా వెళ్ళి దిగబెట్టాను. ఇంటిల్లిపాదీ నాకు దూరంగా వెళ్ళి పోతున్నందుకు బాధపడ్డారు.

రైలు కదిలేలోగా ధైర్యం చేసి సీతతో చెప్పేదామని నోటిదాకావచ్చి ఆగిపోయాను.

ఆ వూరు వెళ్ళిన కొత్తల్లో గోపీ దగ్గర నుంచి తరచుగా ఉత్తరాలు వచ్చేవి, నేను కూడా వెంట వెంటనే ఉత్తరాలు రాసేవాణ్ణి. వాళ్ళింట్లో ప్రతి ఒక్కరినీ పేరుపేరునా అడిగినట్లు, సీత ఇంటర్ పాసైందని తెలిసి ఎంతో సంతోషించాను కంగ్రాచ్యులేషన్స్ చెప్తూ డిగ్రీ చదవమని ఉత్తరం రాశాను. గోపీకి రాస్తున్న కవర్లోనే ఆ ఉత్తరం పెట్టాను.

నా ఉత్తరానికి సీత వెంటనే రిప్లై రాసింది. ఆతృతగా విప్పి చదివాను. ఎంతో వోపికగా పెద్ద ఉత్తరం రాసింది. నా సలహాకి థాంక్స్ చెప్పింది. తరచుగా తనకీ ఉత్తరాలు రాయమంటూ ముగించింది ఆ ఉత్తరం.

ఎందుకైనా ఏమైనా అనుకుంటారేమోనని వెంటనే ఉత్తరం రాయడానికి భయపడ్డాను. కొద్దిరోజులాగి ఆలస్యానికి క్షమించమంటూ ఉత్తరం రాశాను.

తనకి క్లర్క్ అప్రెంటీస్‌గా వచ్చినట్లు రాసింది. ఈలోగా నాక్కూడా జాబ్ వచ్చింది. ఉద్యోగంలో చేరిన కొత్తవల్ల వెంటనే లెటర్ రాయలేకపోయాను. అప్పుడే గోపీకి, నాకు మధ్య ఉత్తరాలు తగ్గిపోయాయి. ఆఫీసులో పని ఎక్కువై నేను రాయలేకపోయాను. గోపి కూడా ఏదో కంపెనీలో రిప్రజెంటేటివ్‌గా చేరినట్టు తెలిసింది.

అలభ్యం అమృతం విషం అంటారు—బహుశా అదే నా జీవితంలో నిజం అయింది.

నా కాళ్ళమీద నేను నిలబడి ఇంట్లోవాళ్ళ ఒత్తిడివల్ల పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించుకున్నాను. కాని వాళ్ళు తెచ్చిన సంబంధాలు కాదంటూ కాలం వెళ్ళబుచ్చుతున్నాను.

నా మనసంతా సీతే నిండి ఉంది. ఏమీ తోచనప్పుడు, ఒంటరిగా ఉన్నప్పుడు సీత రాసిన రెండు మూడు ఉత్తరాలు చదువుతూ గంటలకొద్దీ వాళ్ళ ఆల్బంలోంచి తస్కరించిన సీత ఫోటోనే చూస్తూ గడిపేవాణ్ణి.

పిరికి వాణ్ణి!

సీతని పెళ్ళి చేసుకుంటానని ఎవరికీ చెప్పలేకపోయాను. పోనీ తనకే ఉత్తరం రాస్తే ఇలాంటి విషయాలు ఉత్తరాలవల్ల తేలవు. నేను అప్పట్లో ఆ ఊరు వెళ్ళే స్థితిలో లేను

నా కొలీగ్ శేఖర్ ఆఫీసు పనిమీద ఆ వూరు వెళుతున్నాడు. ముందు రోజు రాత్రి తెగ ఆలోచించి, శేఖర్ ద్వారా కబురు పంపాలని నిశ్చయించుకున్నాను.

గోపికి ఉత్తరం రాసిద్దామనుకుని మానేశాను శేఖర్‌కి సీత ఫోటో చూపించి, నా మనసులో బాధంతా చెప్పాను. శేఖర్ సీత ఫోటో చూశాడు.

నేను చెప్పేసిందంతా విన్నాడు. గోపీని కలుస్తానని, నా దగ్గర అడ్రెస్సు తీసుకుని బండెక్కాడు.

శేఖర్ ఈ పని ఏం చేసుకొస్తాడోనని నేను ఆత్రతగా ఎదురు చూస్తున్నాను. సీత నన్ను చేసుకోవడానికి ఇష్టపడుతుందా? అసలు సీత నన్ను ప్రేమిస్తుందా. . .!

శేఖర్ దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది. తను క్షేమంగా చేరినట్లు, శేఖర్‌ని కలిసినట్లు ఇంకా ఆ విషయం ప్రస్తావించలేదని రాశాడు.

సమయం సందర్భం లేకుండా మాట్లాడితే కొన్ని ప్రయత్నాలు బెడిసి కొడతాయి. వీలు చూసి కదుపుతాడని, శేఖర్ కోసం ఎదురు చూస్తూ, ఆఫీసుకి వెళ్ళి వస్తున్నాను.

వారం రోజుల్లో శేఖర్ తిరిగి వచ్చాడు. ఆత్రతగా స్టేషన్‌కి వెళ్ళాను. శేఖర్ మొహంలో ఆనందరేఖలు మచ్చుకి కూడా లేవు. అయినా ఆ విషయం కదిపాను.

"సారీ గురూ. . .ఆ అమ్మాయికా ఉద్దేశం లేదట. . ." పొడిగ్గా రెండు ముక్కల్లో చెప్పాడు

ఆటోలో వెళుతున్నప్పుడు వాడేం మాట్లాడ లేదు. కళ్ళు తిరిగి పడి పోతానేమోననిపించింది నాకు. "తనకా ఉద్దేశం లేదందా—!" తను ఇన్నాళ్ళూ కట్టుకున్న ఊహాసౌధాలు ఒక్కసారిగా కూలి పోయాయి. తన రంగుల ఊహా చిత్రం ఎవరో రంగులు పిచ్చిగా జల్లి పాడు చేశారు. తన కన్నీటి కల మధ్యలో తెగిపోయింది.

తనదే తప్పు. . .తప్పంతా తనదే—బుద్ధి లేకుండా, అర్హత తెలుసుకోకుండా ప్రేమించడం తనది తప్పు.

సీత అందగత్తె కాదు. తనకి నేను తగనా. .! ఎందుచేత అలా అంది. . .?

'గోపీగారు నీకు ఉత్తరం రాసిచ్చారు" అంటూ కవరు తీసిచ్చాడు శేఖర్. శేఖర్ రూములో కూర్చుని ఉత్తరం విప్పాను.

"డియర్ సాగర్. . .!

మన మధ్య పూర్తిగా ఉత్తరాలు ఆగిపోయాయి. కారణం తెలియదు. శేఖర్‌గారు అడిగిన విషయం సీతతో ప్రస్తావించాను.

మనం బలవంతం చెయ్యలేం. తనూ చదువు కుంది. ఉద్యోగం కూడా చేస్తోంది. ఆలోచించుకునే వయసుంది.

ఎందుచేతనో తను సుముఖంగా లేనట్లు చెప్పేసింది. ఈ విషయం రాయడానికి నేనెంతో బాధ పడుతున్నాను.

గోపీ'

ఆ ఉత్తరాన్ని నాలుగైదుసార్లు చదివాను. ఏడుపొచ్చింది.

జీవితంలో ఇంకెప్పుడూ ఏ ఆడదాన్ని గుడ్డిగా ప్రేమించకూడదు. ఇప్పుడు ఏం చెయ్యాలి? ఏదో చెయ్యాలనే తాపత్రయం.

వెంటనే ఆ వూరు వెళ్ళి "నీకు నేను తగనా. .?" అని సీతని నిలదీసి అడిగెయ్యాలనిపించింది. లేకపోతే "ఎందుకలా అన్నా" వంటూ ఉత్తరం రాస్తే. . అదీ సవ్యమైనదికాదు.

సీత అందగత్తె కాదు. కాకపోతే చదువుకుం సంస్కారం ఉంది. ఉందని నేననుకున్నాను. లేకపోతే ఎంతో పెద్ద మనిషి తరహాగా అడిగొస్తే, తనకా ఉద్దేశం లేదంటూ చెప్తుందా. .!

నిర్మల ఇంటర్ చదువుకుంది. సీతకంటే బావుంటుంది. చూడగానే పెళ్ళి చేసుకోవడానికి ఇష్టపడ్డాను!

నా పెళ్ళి ఇంకా నెల రోజులుండనగా మా కొలీగ్ పెళ్ళికి విజయవాడ వెళ్ళాను. సీత కూడా ఆ పెళ్ళికి వచ్చింది. పెళ్ళి కూతురు సీతకి కజి,




# నోటి దుర్వాసనను ఆపండి... కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో దంతక్షయాన్ని ఎదుర్కోండి

ప్రతిసారీ భోజనం చేసిన తర్వాత, కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకోండి. కోల్గేట్, ప్రపంచ-మంతటా దంత వైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.

మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన, ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.

అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు, దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.

కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పనిచేస్తుందంటే :



మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.

కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా లోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను బాక్టీరియాను తొలగిస్తుంది.

ఫలితం : ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.

హాయినగొలిపే, తాజా శ్వాసకోసం, పళ్ళను తెల్లగా రూపొందించేందుకు ప్రపంచంలో ఎక్కువ మంది, మరే ఇతర టూత్‌పేస్ట్ కన్న ఎక్కువగా కోల్గేట్‌నే కొంటూ ఉంటారు !




ఒక్క దంతవైద్యులు మాత్రమే దీనికన్న మేలైన దంతరక్షణ సమకూర్చగలరు.

DC.G.64 TL

పిన్నరట.

పందిట్లో రాట పట్టుకుని నిలబడి ఉంటే, నేనే వెళ్ళి పలకరించాను.

'బావున్నారా...?' అడిగింది సీత.

"ఆ ఖారో..." వ్యంగ్యంగా అడిగాను.

"నిక్షేపంలా ఉన్నాను!" నవ్వుతూ అంది.

నీకేం నిక్షేపంలా ఉంటావు. నా గుండెల్లో మంటలు రేపి, నిశ్చింతంగా ఉంటావు." నా మనసు లోనే అనుకున్నాను.

పెళ్ళి కొడుకు నీకు తెలుసుకదా" ఏదో చూస్తూ అంది.

"అవును" పొడిగా సమాధానం చెప్పాను.

"మరేమిటి విశేషాలు" యథాలాపంగా అడిగింది సీత.

"వచ్చే నెల పదిహేనో తారీఖున నా పెళ్ళి." అదో పెద్ద విశేషంలా చెప్పాను.

తుళ్ళి పడింది. తమాయించుకుని, "కంగ్రాచ్యులేషన్స్" అంది.

'థాంక్స్' అన్నాను.

ఇంతలో సీతని ఎవరో పిలిస్తే వెళ్ళిపోయింది. ఆ తరవాత సీతని పెళ్ళిలో కలిసే అవకాశం కలగలేదు. ఒక్క అరగంట సీతతో ఒంటరిగా మాట్లాడే అవకాశం వస్తే బావుణ్ణనిపించింది. పర్సులో ఉన్న ఉత్తరాలు, ఫోటో ఇచ్చేద్దామను కున్నాను. అవకాశం కలగలేదు.

● ● ●

బాంకి దగ్గర పడడంతో నా ఆలోచనకి అంతరాయం కలిగింది. అప్పటికే సీత గేటు దగ్గర నా కోసం ఎదురు చూస్తోంది. ఇద్దరం కలిసి బైటికి వచ్చాం.

"ముందుగా కడుపులో కాఫీ పడాలి..." అంటూ హోటల్ తాజ్‌వైపు నడిచింది సీత. ఆమెని అనుసరించాను.

వాళ్ళ బాంకి కబుర్లు ఏవో చెప్తోంది. అలా ఎందుకు చెప్పావని అడిగితే ఏం చెప్తుంది? ఇప్పుడు అడగడం అనవసరం. ఆ విషయం మర్చిపోవడం మంచిది. కాని ఎలా మర్చి పోవడం..?

హోటల్లో కాఫీ తాగాక వాళ్ళ రూమ్‌వేపు నడిచాం.

"మా అన్నయ్యకు కూడా ఈ ఊరి నుంచి ట్రాన్స్‌ఫరైపోయింది. నేను ఒక్కర్తినే మిగిలాను ఈ వూళ్లో..." రూమ్ తలుపుతీస్తూ అంది.

'అవును...నీవు ఒంటరిదానివి. నీకు తోడక్కర లేదు' కసిగా మనసులోనే అనుకున్నాను.

"నా స్నేహితురాలు ఒకామెతో కలిసి ఉంటు న్నాను. ఆమె పి. అండ్ టి. లో పనిచేస్తోంది" అని చెప్పింది.

లోపలికి వెళ్ళి ఆమె చూపించిన కుర్చీ మీద కూర్చున్నాను. సీత ఎంతో హాయిగా మాట్లాడు తూంది. తను అడిగిన ప్రశ్నలకి "ఆ" అంటూ సమాధానం చెపుతున్నాను. అంతేగాని మనస్ఫూర్తిగా మాట్లాడలేక పోతున్నాను.

అసలు నేనెందుకు బాధ పడాలి. చేజేతులా తనే చేసుకుంది. తనకే లేనిది నాకెందుకు అని నా మనసుకి నేనే సమాధానం చెప్పుకున్నాను.

"మీరెప్పుడు పెళ్ళి చేసుకుంటారు?" సడన్‌గా నేను వేసిన ప్రశ్నకి సీత దగ్గర్నుంచి సమాధానం రాలేదు. మౌనంగా తల వంచుకుని ఉండిపోయింది.

"సీతా...మిమ్మల్నే..." రెట్టించి అడిగాను.

బరువుగా ఊపిరి పీల్చుకుంది. ఆమె సమాధానం కోసం ఎదురు చూస్తున్నాను.

"అందని వాటికోసం ఆశగా ఎదురు చూశాను. నా మనసులో మాట బైటికి చెప్పలేక నాలో నేనే ఎంతో మథన పడ్డాను. ఆడపిల్లని, ధైర్యంచేసి. 'నన్ను పెళ్ళి చేసుకుంటారా' అని అడగలేకపోయాను, మీరు నావేపు ఆరాధనగా చూసే చూపుల్లో నా మీద మీకు మనసుందని తెలుసుకున్నాను. కాదు భ్రమ పడ్డాను. ఏనాటికైనా మీరే వచ్చి నన్ను చేసుకుంటారని ఎన్నో కలలు కన్నాను. ఆ శుభ ఘడియ కోసం ఎదురు చూస్తున్న తరుణంలో మీ స్నేహితుడు వచ్చి, నన్ను చూసి, తనని మీరే పంపారంటూ, నన్ను చేసుకోడానికి తనకేం అభ్యంతరం లేదంటూ చెప్పే... అన్నాళ్ళ నా కల గూడు చితికి పోయింది. ఘోరంగా ఏడవాలను కున్నాను. కానీ ఏడవ లేక పోయాను. కుళ్ళికుళ్ళి ఏడిచాను నా దిగులు నా గుండెల్లోనే దాచేసు కున్నాను. అన్నయ్యకీ విషయం చెప్పలేదు. చెప్పి ప్రయోజనం లేదిక. అందుచేత శేఖర్ని చేసుకోమని చెప్పేశాను..."

సీత చెప్తుంటే అచేతనంగా ఉండిపోయాను. కళ్ళు గిర్రున తిరుగుతున్నట్లు అనిపించింది. కుర్చీ కోడు బలంగా పట్టుకున్నాను.

ఎక్కడ జరిగింది పొరపాటు? శేఖర్ స్వార్థంతో ఎంత పని చేశాడు! స్నేహితుడని నమ్మి సాయం చెయ్యమంటే...రెండు నిండు జీవితాలు నాశనం చేశాడు.

నా బతుకే నాశనం ఐయింది. సీతకి నిజం తెలియదు. తెలిస్తే...తెలిస్తే...సీత ఈ నిజాన్ని భరించగలదా! లేదు. సీతకి ఈ నిజం తెలియకూడదు. ఈ విషయం నేను బైటికి కక్కలేను. నాలోనే దిగమింగుకుంటాను.

రెండు నిముషాల అనంతరం నేనే తేరుకున్నాను. సీత ఇంకా ఏడుస్తూంది.

"నన్ను తప్పుగా అర్థం చేసుకున్నావు సీతా.." అంటూ లేచి నిలబడ్డాను.

చివ్వున తల ఎత్తింది. ఆమె వేపు చూసే ధైర్యం లేక గోడ మీద పెయింటింగ్స్‌వేపు చూస్తూ నిలబడ్డాను.

"శేఖర్ని కాదనకుండా ఉద్ధరించింది. మంచి సంబంధం...వస్తాను." అంటూ బైటికి నడిచాను. ఇంక ఒక్క ఒక్క క్షణం ఉంటే నా కళ్ళల్లో కన్నీళ్ళు ఆమె కంట పడతాయి. ★

ఎమెస్కో పాకెట్ బుక్స్ - జులై, ఆగస్ట్ విడుదలలు

ఒక్కొక్కటి రు. 3-50 మాత్రమే!

EPB 362 మిసెస్ చైతన్య - వేములపల్లి కుంతల
EPB 363 ఆశల ఆకాశం - ఎ. లక్ష్మీకుమారి
EPB 364 మంచి మనసులు - లక్ష్మి
EPB 365 కర్మభూమి - వసుంధర
EPB 366 సత్యం శివం సుందరం - డి.వి.ఎస్.ఆర్. మూర్తి
EPB 367 లవ్ మీ - నీలంశెట్టి రమాదేవి




మీ దగ్గరలో వున్న బుక్‌షాపుల్లో గానీ న్యూస్ పేపర్ ఏజెంట్ల దగ్గర గాని దొరుకుతాయి. వారి వద్ద లేకపోతే తెప్పించి పెట్టమనండి. వీలు కాకపోతే – మీకు కావలసిన పుస్తకాల వెలకు మించి 1 రూపాయి కలిపి M.O చేయండి. 8 ఒకరూపాయికి వి.పి. పోస్టేజి తప్పు మీకు సదుపాయం ఒకేసారి 2 పుస్తకాలు అంతకు మించి తెప్పించుకునే వారికే సుమండీ! మీకు కావలసిన పుస్తకాల నంబర్లు M.O కూపనులోనే రాసి పంపండి!

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
3237, రాష్ట్రపతి రోడ్ • సికింద్రాబాద్ - 500 003